# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 84 పేజీలు - 6 ఆదివారం 16 ఫిబ్రవరి 2025


## గిరిజన జాతి కోసం త్యాగం చేసిన సేవాలాల్

- ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి
- జయంతి వేడుకల్లో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,ఫిబ్రవరి15:** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు. గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండా లను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని వెల్లడించారు. మాట్లాడుతూ.. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజక వర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రిడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్టు చెప్పారు. గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్టు చెప్పారు.



## దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

- ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ
- కేబినేట్‌పై చర్చించలేదని వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి15:** తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి

వివరాలు 2లో

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

- రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**తొలి అక్షరం/నల్లగొండ, ఫిబ్రవరి15:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని



ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో

వివరాలు 2లో

## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి







తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్

## తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

- రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం



## కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

- బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా
- గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా
- ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

**తొలి అక్షరం/ఖమ్మం,ఫిబ్రవరి15:** రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి

వివరాలు 2లో



## సతీష్ అక్రమ ఆస్తి రూ.100 కోట్లు

- ఏసీబీ దాడుల్లో దొరికిన విలువైన డాక్యుమెంట్లు, డబ్బులు నగలు

**తొలి అక్షరం/గచ్చిబౌలి,ఫిబ్రవరి15:** గచ్చిబౌలిలో విద్యుత్ శాఖ ఏడీఈ సతీష్ రూ.50వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కిన విషయము విధితమే.. దీంతో నిన్నటి నుంచి ఆయన నివాసంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఓపెన్ ప్లాట్లు, విల్లా, భవనాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ స్థిరా స్తుల మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తు న్నారు. ఏడీఈ నివాసంలో స్థిరాస్తి పత్రాలు, బంగారం, నగదు స్వాధీనం చేసుకు న్నారు. సోదాల అనంతరం సతీష్ ని రిమాండ్ కు తరలి ంచారు. కస్టడీకి తీసుకొని విచారిస్తే మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశముందని భావిస్తు న్నారు. ఏసిపి అధికారులు భావిస్తున్నారు. ఎవరి కి



తెలియకుండా ఎక్కడైనా బినామీ పేర్ల తో దాసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. సతీష్ ని కస్టా నికి తీసుకుని విచారించిన తర్వాతనే పూర్తి ఆస్తు లు వివరాలు వెలువడి అవకాశాలు ఉన్నాయి.




## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

**తొలి అక్షరంహైదరాబాద్, ఫిబ్రవరి15:** కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్‌ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే

వివరాలు 2లో

## బిటెక్ పట్టభద్రులకు నైపుణ్యం కోర్సులు

- జీసీసీల్లో యువతకు ఉద్యోగ
- అవకాశాలు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి15:** గ్లోబల్ కేపబిలిటి సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవతీసుకుంటుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయమై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో జీసీసీలకు అనుకూల వాతావరణ ఉండడం వల్ల నగరం జీసిసిలకు హబ్‌గా మారుతుందన్నా రు. ప్రస్తుతం నగరంలో 355 జిసిసిలలో దాదాపు మూడు లక్షలమంది ఉద్యోగులు పనిచేస్తున్నారని, ప్రముఖ దిగ్గజ కంపెనీలు కొత్తగా జిసిసిలను హైదరాబాద్‌లో ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని మంత్రి వివరించారు. ప్రధానంగా బ్యాం కింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బిఎఫ్ఎస్ఐ) రంగంలో ఏర్పాటవు తున్న జిసిసిల సంఖ్య పెరుగుతుందన్నారు. బిఎఫ్ఎస్ఐ కన్సార్టియం, ఎక్విప్ సహకారంతో స్కిల్ యూనివర్సిటీ ద్వారా బిఎఫ్ఎస్ఐ జిసిసిలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులుగా తెలంగాణ యువతను

వివరాలు 2లో

# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**- సిబ్బంది, నిర్వాహకులు, దాతలకు అభినందనలు**

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి15:**సమాజ సేవా రంగంలో ఎన్టీఆర్ ట్రస్ట్ 28 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ట్రస్ట్ సిబ్బందికి, నిర్వాహకులకు, దాతలకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, విపత్తు నిర్వహణ సాయం, సాధికారత జీవనోపాధి రంగాలలో పేదలకు, ఆపన్నులకు చేయూతనిస్తున్న మీ సేవా స్ఫూర్తి ప్రశంసనీయమన్నారు. ఈ క్రమంలో మహనీయుడు ఎన్టీఆర్ ఆశయాలను నెరవేరుస్తూ... మీ కృషి ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు చంద్రబాబు.

# ఘనంగా కొనసాగుతున్న సమతా కుంభ్ ఉత్సవాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి15:** ఆధ్యాత్మిక నగరిగా భాసిల్లుతున్న రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని శ్రీ రామానుజక్షేత్రంలో సమతా కుంభ్ 2025 ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు పాల్గొంటున్నారు. సమతాకుంభ్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఆరో రోజు ఉదయం సుప్రభాత గోష్ఠితో పూజా కార్యక్రమాలు మొదలయ్యాయి. చినజీయర్‌స్వామి మార్గనిర్దేశంలో అందరూ ధ్యాన పద్ధతిని నేర్చుకున్నారు. ఆ తర్వాత అష్టాక్షరీ మంత్రజపంతో పాటు ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. సేవాకాలం, శాత్తుముఱై తర్వాత భక్తులందరికీ స్వామివారు తీర్థం అందజేశారు.

# బిటెక్ పట్టభద్రులకు నైపుణ్యం కోర్సులు

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని తె లిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా బిఎఫ్ఎస్ఐ స్కిల్లింగ్ పేరిట ప్రత్యే ప్రోగ్రాంను ప్రారంభించిన ట్లు వెల్లడించారు. బీటెక్ పట్టభద్రులకు నాలుగు నె లల పాటు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్టమెంట్ బ్యాంకింగ్, స్టాఫ్‌వేర్, ప్రొగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై తర్ఫీదు ఇస్తామని మంత్రి వివరించారు. ఈ కోర్సుకు కేవలం సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాలకుగాను రూ.5వేలు చెల్లించాల్సి ఉం టుందని తెలిపారు. ఈసారి ఈ కోర్సుకు 1,320 మంది బిటెక్ పట్టభద్రులు రిజిస్టర్ చేసుకున్నారని, వీరికి ప్రత్యేకంగా ఆదివారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండి యా(ఈఎస్ఐసి) ప్రాంగణంలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తా మన్నారు. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్న పట్టభద్రులు స్కిల్ యూని వర్సిటీ వైబ్‌సైట్‌ను సందర్శించాలని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు.

# దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

(మొదటి పేజీ తరువాయి)

సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పద వులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరి ంచానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీ కరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్త రణ, పీసీసీ కార్యకర్త కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకు ంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

# తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

**• రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి15:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ–సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ–సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ–సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ పక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు పక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర పక్రియ అని, మీ–సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్




**తొలి అక్షరం/హైదరాబాద్, 15:**తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఇప్పటిదాకా ఆ స్థానంలో దీపా దాస్ మున్షి ఇన్చార్జిగా వ్యవహరించారు . ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ నియమితులయ్యారు. ఆమెమధ్యప్రదేశ్‌కు చెందిన మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగి కీలక పదవులను నిర్వహించారు. ఆల్ ఇండియా ఎన్,ఎస్,యూఐ మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, అలాగే ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ చైర్‌పర్సన్‌గా ఆమె పాత్ర ప్రశంసనీయమైనది. అంతేగాక, ఏ,ఐ,సీ,సీలో కూడా కీలక బాధ్యతలు నిర్వహించిన ఆమె, 2009 మరియు 2014 లోక్‌సభ ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని మంద్‌సౌర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. భవిష్యత్ భారత ప్రధానిగా గుర్తింపు పొందిన రాహుల్ గాంధీ గారి అత్యంత నమ్మకమైన నేతల్లో మీనాక్షి నటరాజన్ ఒకరు నాయకురాలిగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా నియమితులవ్వడం హర్షణీయమైన పరిణామం. ఈ కొత్త బాధ్యతల్లో ఆమె విజయవంతంగా నిర్వహిస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తారని అంటున్నారు.

# పది పరీక్షల నిర్వహానకు పటిష్ట భద్రత

**• పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు**

**• 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్**



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి15:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్–సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు కమషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్–1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 2145 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

# నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**• డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి**




**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి15:** ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.


# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో త్తటెడు మట్టి పోయలేదన్నారు.రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. 'మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు. ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యారు ్థలు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించి నందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

# రాష్ట్రంలో ఊపందుకున్న మద్యం అమ్మకాలు

**• డిమాండ్ తగ్గట్టుగా బీర్ల ఉత్పత్తి..**




**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి15:** రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపందుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. వీటిలో కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్లకు చెందిన బీర్లు సప్లయ్ అవుతున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి. మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పెరిగిన మద్యం ధరలు ఈనెల 11 నుంచే అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు వల్ల ఏడాదికి రూ.2వేల కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## సిద్ధార్థలో ఘనంగా స్వయం పాలన దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/చెన్నారావుపేట ఫిబ్రవరి 15:** మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించిన జరిగింది. డీఈఓ గా సహస్ర ,ఎంఈఓగా త్రైత శ్రీ. పాఠశాల చైర్మన్గా జస్వంత్. హెచ్ఎంగా తరుణ్ కుమార్. వైస్ ప్రిన్సిపల్ గా కరుణ శ్రీ. ఎంపీడీవో గా ప్రసన్న . ఎం పి ఓ భరత్. డాక్టర్లుగా తిరుమల, వినోద్ కుమార్. పీఈటీలుగా అమృత వర్షిని ,ప్రియాంక, హిమబిందులు వ్యవహరించారు. సిద్ధార్ధ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం వహించరన్నారు. కష్టపడి చదివిన విద్యార్థికి ఉన్నత స్థానంలో ఉంటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు.హెచ్ఎం అండెం కర్ణాకర్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కలకోట శ్రావణి - సంతోష్ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరైన మేకల నాగన్న



**తొలి అక్షరం/మహబూబాబాద్ ఫిబ్రవరి 15:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్ సి ఫంక్షన్ హాల్ లో ఈరోజు జరిగిన రాజోలు గ్రామ వాస్తవ్యులు కలకోట భాస్కరరావు - మాధవి దంపతుల కుమార్తె చి శ్రావణి - సంతోష్ కుమార్ వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేకల మేకల నాగన్న ఈ దంపతులను ఆశీర్వదించి అక్షంతలు వేసి ఈ నూతన వధూవరులు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుని మనసారా కోరుకుంటూ ఈ కార్యక్రమంలోని పోతుల, దిలీప్ కలకోట,మాధవరావు మట్ల,కిషోర్ వెంకటేష్ అత్తిరామ్ , గోపి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కామ్రేడ్ దర్మ బిక్షం జయంతి వేడుకలు..



**తొలి అక్షరం/కురవి, ఫిబ్రవరి 15:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కేంద్రంలో ఈరోజు జరిగిన వేడుకలకు ముఖ్యఅతిధులుగా గీతపనివారలసంఘంలి రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలి నల్లుసుధాకర్ రెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు ) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్.హాజరైనారుఈ కార్యక్రమంలో గీతపనివారలసంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి గౌడ్, గీతపనివారలసంఘం రాష్ట్ర సమితి సభ్యులు బండారి రమేష్ గౌడ్, ప్రముఖ జర్నలిస్టు బాలగాని నవీన్ గౌడ్, గీతపనివారాలసంఘం జిల్లా కార్యదర్శి గడ్డం బాబు సంఘం నాయకులు గోరు రాజన్నగౌడ్, కత్తి వీరన్న గౌడ్, మోటపోతుల నాగరాజుగౌడ్, బొమ్మగాని అనిల్ గౌడ్, సిపిఐ నాయకులు బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న నిలుగొండ నాగేశ్వరరావు, తురక రమేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు

## గ్రీన్ ఇండియా చాలెంజ్ షాద్ నగర్ నియోజకవర్గం కోఆర్డినేటర్గా తమగొండ రాజశేఖర్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి15:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్ గా షాద్ నగర్ కి చెందిన తమగొండ రాజశేఖర్ ను గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కార్యాలయం నుండి నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు, ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కు , గ్రీన్ ఇండియా ఛాలెంజ్ టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికైనా గౌడ సంఘ బీసీలను గుర్తించండి

**● బీసీలకు రిజర్వేషన్లు ఉన్నటువంటి హక్కులను కల్పించాలని దొంతు నరసయ్య ● తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై సర్వే చేపించి లెక్క తేల్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్న దొంతు నరసయ్య**



**తొలి అక్షరం/ బయ్యారం ఫిబ్రవరి 15:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో దొంతు నరసయ్య మాట్లాడుతూ అంతకుముందు పాలించిన ప్రభుత్వాలు బీసీలను అణగదొక్కే దిశలోకే తీసుకుపోవడం జరిగింది ఎందుకంటే అప్పుడు ఉమ్మడి రాష్ట్రం ఉండడం వల్ల బీసీల సర్వే లెక్కలు చేపించినటువంటి దాఖలు ఏ ప్రభుత్వం చేపట్ట లేదు కాబట్టి అప్పటినుండి బీసీలు ఎనకందులోనే ఉన్నాం కానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించినప్పటికీ ఆ ప్రభుత్వం కూడా బీసీల పట్ల మొండి వైఖరి వహించడం జరిగింది కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 12 13 నెలలోనే ఎస్టి ఎస్సి బిసి మైనార్టీ అన్ని వర్గాల ప్రజలందరికి మొన్న కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేపించి ఏ వర్గాల ప్రజలు ఎంత శాతం ఉన్నదని తేల్చి చెప్పినటువంటి ప్రభుత్వం ఏదైనా ఉన్నది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన అన్నారు ఇప్పటికైనా 56% ఉన్న బీసీలకు అన్ని రిజర్వేషన్లు కల్పించాలని ఉన్నత పదవులు కేటాయించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ గౌడ సంఘ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## 20న ఆరు గ్యారెంటీల అమలుకై చలో హైదరాబాద్

**● వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన గుగులోత్ సక్రు**



**తొలి అక్షరం/గార్ల ఫిబ్రవరి 15:** మహబూబాబాద్ జిల్లా గార్ల పట్టణంలోని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో,పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ సక్రు ఆధ్వర్యంలో"'ఛలో హైదరాబాద్"వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది.అనంతరం ఆయన ప్రజలను,పార్టీ శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ,సీపీఐ యం.యల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలుకై, సకాలంలో రైతు భరోసా అమలుకై,అర్హులందరికీ డబుల్ రూమ్ ఇండ్ల సాధనకై,యువకులకు ఏటా రెండులక్షల ప్రభుత్వ ఉద్యోగాల హామీ సాధనకై,పోడ భూముల పట్టాల మంజూరికై,నెలకు 4000/-ల రూపాయల చేయూత ఫించన్ కొరకై,గృహ జ్యోతి,మహాలక్ష్మి,మరియు గృహ జ్యోతి పథకాల హామీల అమలుకై సర్కార్ అవలంభిస్తున్న మొండి వైఖరికి వ్యతిరేకంగా ప్రజా డిమాండ్స్ సాధన కొరకు ఈనెల 20 వ తారీఖున హైదరాబాద్ లో ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని,ఈ కార్యక్రమానికి ప్రజలు,పార్టీ కార్యకర్తలు గార్ల మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు సూత్రపు మనోహర్, మట్టపల్లి వీరభద్రమ్, పార్టీ మండల నాయకులు గౌని భద్రయ్య,మాలోత్ మాన్య,ఇర్రి రవి,బి.మంగిలాల్,జీ.శంకర్,జీ.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## లైవ్ ఆధ్వర్యంలో 286వ సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బంజారా ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ జయంతి 286వ ఉత్సవాలను బంజారా గోర్ మాటి ప్రజలు, మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా (లైవ్ ) లంబడ ఐక్యవేదిక అధ్యక్షులు అత్యంత ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ ఉత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయని వరంగల్ రూరల్ జిల్లా గోర్ బంజారా యూత్ ఫెడరేషన్ గోర్బాంజ ప్రజలను పిలుపునివ్వడం జరిగింది. ఈ ఉత్సవాలలో ప్రతి గ్రామంలో ఉన్నటువంటి బంజారా ప్రజలు పాల్గొని, సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, అదేవిధంగా ప్రతి గ్రామంలో సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టాపించాలని, తెలపడం జరిగింది. ఈ సమావేశంలో గోరుమాటి ప్రజలు తమ మనోభావాలను వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా సంతు శ్రీ సేవాలాల్ ఆరాధ్య దైవమైనటువంటి భక్తి మార్గానికి చెందినటువంటి కబీర్ దాస్ రైదాస్ అయినటువంటి భక్తి మార్గానికి చెందిన ప్రముఖ భగవంతునిగా ఇతని బంజారా ప్రజలు పూజించడం జరుగుతుంది. సంత్ అనగా సత్ప్రవర్తనతో ఉండడం అని అర్థం. కావున నేటి సమాజంలో ఉన్నటువంటి బంజారా ప్రజలు దృఢమైన ఆలోచనలతోటి సత్ప్రవర్తనను కలిగి సమాజంలో ఉన్నత స్థానంలో ఎదగడానికి కృషి చేయాలని సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రజలను బోధించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోరుమాటి గౌరవనీయులు లైవ్ లంబాడ ఐక్యవేదిక వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ దేవేందర్ నాయక్ జాదవ్, వాంకుడోత్ శంకర్ బోడ శ్రీకాంత్, ఎం .రమేష్,అనిల్ భాస్కర్,వీరన్న,బిక్షపతి,ప్రవీణ్ చిట్టిబాబు, ప్రశాంత్ మరియు గౌరవ అతిధులు మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ముఖ్య అతిధుగా ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది.



## ఘనంగా సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి



**తొలి అక్షరం/బయ్యారం ఫిబ్రవరి 15:** బయ్యారం మండల కేంద్రంలో సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమం మరియు భారీ భోగ్ బండారో కార్యక్రమం సేవాలాల్ మహారాజ్ నిర్వాహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మహబూబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు నాయక్ గారు మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవము. అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు.సంత్ సేవాలాల్ మహారాజ్ మహిమలు అద్భుతమైనవి. వీటి మీద అనేక కథనాలు కలవు. వాటిలో పురుషున్ని స్త్రీగా మార్చడం, ఒక ముంత బియ్యంతో 10,000 మందికి భోజనాలు పెట్టడం, చనిపోయిన వ్యక్తిని మూడు దినాల తరువాత బ్రతికించడం, విషం కలిపిన తీపి వంటకాలను నిర్వీయం చేయడం. ఉధృతంగా పారే ప్రవాహాన్ని ఆపి తమ తండా ప్రజలను, ఆవులను దాటించడం. సేవాలాల్కు అపకీర్తి తీసుకురావాలని జాదూగర్ వడితియా ఒక పురుసుడికి ఆడవేషం వేసి తీసుకువచ్చి సంతానం ప్రసాదించాలని కోరతాడు. సేవాలాల్ తథాస్తు అంటూ దీవిస్తాడు. నిజంగానే ఆ పురుషుడు స్త్రీగా మారిపోతాడు. అలాగే సేవాలాల్ దర్బారులోనికి తలవంచి ప్రవేశించడానికి అతడి ప్రవేశ మార్గంలో చిన్న తలుపును ఏర్పాటు చేయగా సేవాలాల్ తన ఆకారాన్ని కుదించుకుని తలవంచకుండానే ఆ దర్వాజాలో నుండి ప్రవేశిస్తాడు. అలాగే సేవాలాల్ను బావిలో దిగి సన్నని నూలు పోగు ఆధారంతో పైకి వచ్చి తన భక్తిని నిరూపించారు. పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కంబాల ముసలయ్య గంగుల సత్యనారాయణ శంకర్ నాయక్ ఆంగోతు శ్రీకాంత్ నాయక్ భూక్య రవి నాయక్ జరుప్లా శ్రీను నాయక్ వ్యవసాయ అధికారి రాంజీ సార్ అజ్మీర కోటేశ్వరరావు నాయక్ బానోతు మురళి కృష్ణ నాయక్ అజ్మీర సునీల్ నాయక్ గోపాల్ నాయక్ బానోతు లక్ష్మణ్ నాయక్ బానోతు రాజేష్ నాయక్ విక్రమ్ నాయక్ వస్య సాదు గుగులోతు మంగీలాల్ నాయక్ నరేష్ నాయక్ బోడ రమేష్ నాయక్ నాగరాజు నాయక్ బావ సింగ్ నాయక్ విక్రమ్ నాయక్ ఉద్యోగ సంఘ నాయకులు బద్రు నాయక్ బానోతు రవీందర్ నాయక్ బాబు నాయక్ అజ్మేరా రూప్లా శ్రీకాంత్ నాయక్ రంగన్న నాయక్ లక్ష్మణ్ నాయక్ రమేష్ నాయక్ రాజేందర్ నాయక్ మంగీలాల్ నాయక్ రామారావు నాయక్ బాబూలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుడి కుటుంబానికి అండగా పదవ తరగతి క్లాస్మేట్స్

**● విద్యార్థులు 2003 -2004 బ్యాచ్ విద్యార్థులు**




**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో విద్యాభ్యాసం చేసిన 2003-2004 సంవత్సర క్లాస్మెంట్స్ బ్యాచ్ అందరూ ఏకమై నెక్కొండ గ్రామానికి చెందిన క్లాస్మెంట్ పోరాండ్ల రాజు, అప్పుల బాధతో పాయిజన్ తీసుకొని మరణించారు, అని తెలిసి 2003-2004 పదవతరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు వారి కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం రూపంలో 41,000 అక్షరాల నలబై ఒక్క వేయి రూపాయలు పోరాండ్ల రాజు కుమార్తె పోరాండ్ల దీవెన, వయస్సు 15 సంవత్సరాలు పాప పేరు మీద పోస్ట్ ఆఫీసులో ఫిక్స్ డిపాజిట్ చేసి స్నేహం విలువను కాపాడటం జరిగింది. గతంలో కూడా 2003-2004 జడ్పీహెచ్ఎస్ మిత్రులు అందరు కలిసి మిత్రుడు మచ్చ రమేష్ మరణిస్తే 40000, మూడు కుమారస్వామి మరణిస్తే 40000, బొంత శ్రీనివాస్ మరణిస్తే 35000, వారి పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. అలాగే భూక్య హేమచందర్ మిత్రునికి బ్రెయిన్ స్ట్రోక్ వస్తేకూడా 40000 హాస్పిటల్ ఖర్చులకు అందించి ఆపదలో ఆదుకున్నారు.స్నేహం అనేది చదువుకున్న రోజుల్లో అయిపోయేది కాదు, స్నేహం అనేది బ్రతికున్నంతవరకు తోడుగా నీడగా కలకలం తోడుండేది అని, ప్రతీ కష్ట సుఖంలో ఎస్ఎస్సి బ్యాచ్ 2003-04 ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి 25,000/ రూపాయలు విరాళం

**● గ్రామ కురవ సంఘం ఉపాధ్యక్షులు ఎత్తిన కుమార్ దేవాలయానికి విరాళం**

**తొలి అక్షరం/నందిగామ, ఫిబ్రవరి15:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి శనివారం నా గ్రామానికి చెందిన ఎత్తిన బాలయ్య కుమారుడు ఎత్తిన కుమార్ గ్రామ కురవ సంఘం ఉపాధ్యక్షులు తమ వంతు రూ 25,000 /-ఇరవై అయ్యాదు వెయ్యి రూపాయలు విరాళం ప్రకటించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ గ్రామ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభించడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొకటి లేదని అన్నారు.ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కూల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయకులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచి శివ కుమార్, జెట్ట యాదగిరి, జకని యాదయ్య ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి





**తొలి అక్షరం/కేశంపేట, ఫిబ్రవరి15:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కేశంపేట్ మండలం లో రైతు వేదిక దగ్గర ఘనంగా జరిగింది. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి బొగ్ బండరో కార్యక్రమం జరిగింది. ప్రతి గిరిజన నాయకులు మహిళలు మరియు యువత యువతీ పార్టీ కి అతీతంగా ప్రతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కేశంపేట్ నాయకులు కేశంపేట గుడి చెర్మన్ సభావాట్ రుప్లా నాయక్, ఉత్సవ కమిటీ కేశంపేట్ మండల అధ్యక్షులు జరుపుల రాజు నాయక్, రుప్లా నాయక్, రాజు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. రాజు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ని ప్రతి ఒక్కరు మన ఇంటి పండుగలాగా జరుపుకోవాలని మరియు కేశంపేట్ మండలంలో సేవాలాల్ గుడికు జాగా అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కు మరియు మరో ఎంపీడీఓ, ఎంఇవో ప్రతి ఒక్కరికి మా గిరిజన నాయకుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు. మరియు ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్ తుమ్మల, గోపాల్, వై.కర్ణాకర్ రెడ్డి, గిరి యాదవ్, కోడూరు రాములు, పవన్ కుమార్ రెడ్డి, కమిటీ నాయుకులు. మాజీ సర్పంచ్ వి.జగన్ నాయక్, మాజీ సర్పంచ్. రాములు నాయక్, మాజీ సర్పంచ్ ఏ. శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ లలిత శంకర్ నాయక్, ఎం.శంకర్ నాయక్, నారాయణ నాయక్, కిష్ట్యా నాయక్, కే.వీరేందర్ నాయక్, దేవుజ నాయక్, శ్రీనివాస్ నాయక్, ఆర్. గోపాల్ నాయక్, జైసింగ్, దేవుల నాయక్, బద్రు నాయక్, వి.శ్రీను నాయక్, రెడ్యా నాయక్, ఎం.శ్రీను నాయక్, రాజు నాయక్, అంజి నాయక్, పరటాల రవి నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకకి హాజరైన దొంతి

- సద్గురు సంత్ సేవాలాల్ లంబాడీల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేసిన దొంతి





**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఉమ్మడి గోట్లకొండ తండా అజ్మీర మంగ్య నాయక్ తండ లో సేవాలల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీను వైస్ ప్రెసిడెంట్ బాణోత్ రమేష్ గుగులోత్ గణేశ్ ఏర్పాటుచేసిన సంత్ సేవలాలు జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి.హాజరై సద్గురు సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలు వేసి లంబాడీల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. లంబాడీ సోదర సోదరీమణులు తమ హక్కుల సాధన కోసం సద్గురు సంత్ సేవాలాల్ ని ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, దుడిమెట్ల కొమురయ్య కూనూసూత్ నైజాం,ఆవుల శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పార్వతి శంకర్, ఎంపీటీసీ సరోజ శంకర్, గణేశ్ అజ్మీరా మాంగ్య తండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివలాల్, గొట్లకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ వెంకట్రం, బొంద్యాలు కీమా శక్రు నెహ్రూ,యువ నాయకులు వినోద్,నవీన్, వెంకన్న, రవి తదితరులు సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు పాల్గొన్నారు.

# యువ నాయకుడు బీసీ బిడ్డ..అవకాశం ఇస్తే సేవచేస్తా..!!

- టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి..
- డిసిసిప్రధాన కార్యదర్శి వరిపల్లి పూర్ణచందర్
- బీసీ రిజర్వేషన్ వస్తే జెడ్పిటిసిగా అవకాశం కల్పించండి

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఫిబ్రవరి 15:** వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో పిసిబిడ్డగా పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తేమీ ముందు ఉండి ప్రజలకు సేవ చేస్తానని డిసిసి ప్రధాన కార్యదర్శి వరిపల్లి పూర్ణచందర్ స్పష్టం చేశారు. నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన వరిపెల్లి పూర్ణచందర్ కాంగ్రెస్ పార్టీలో యువ నాయకునిగా, చురుకైన కార్యకర్తగా ప్రజల్లో మమేకమై కష్టసుఖాలను పాలుపంచు కుంటూ గత రెండు దశాబ్ద కాలంగా పార్టి కి సేవ చేస్తున్నారు. శనివారం హైదరాబాద్ గాంధీభవన్లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదాపూర్వకంగా కలిసి బిసి రిజర్వేషన్ ప్రతిపాదన వస్తే నాకు అవకాశం కల్పించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజలతో మమేకమై కష్టసుఖాలను పాలుపంచుకోవడం జరిగిందని, గత ఎంపీ,ఎమ్మెల్యే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు, అటు ఎంపీ బలరాం నాయక్ , ఇటు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆశీస్సులు తనకు మెండుగా ఉన్నాయని స్థానిక నాయకులు బాగా కాంగ్రెస్ అధ్యక్షులు పేదల యాదవ రెడ్డి మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు స్థానిక నాయకుల అండదండలు తనకు ఉన్నాయని టీ పి సిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కు వివరించడం జరిగిందన్నారు. ఈ విషయంపైస్పందిస్తూ పార్టీకి సేవ సేవలందించి విజయాని.కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అవకాశం వచ్చిన ప్రతి చోట పార్టీ అండగా ఉంటుందని అధైర్యపడ్డోదని హామీ ఇచ్చారన్నారు.



# ఆదర్శప్రాయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్

- గుండ్యా నాయక్, కొండయ్యగడ్డ తండాల్లో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- బంజారా సోదర సోదరీమణులందరికీ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు





**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, ఫిబ్రవరి15:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు, అనంతరం బంజారా సోదర సోదరీమణులందరికీ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన జయంతి సందర్భంగా ఫరూఖ్ నగర్ మండలం గుండ్యా నాయక్, కొండయ్యగడ్డ తండాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజు అని అన్నారు. సేవాలాల్ మహారాజ్ గొప్ప ఆధ్యాత్మిక గురువని, ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలి అన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో గిరిజనుల తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం జరిగిందని, గిరిజనుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన ఘనత, సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం, తండాల్లో సి.సి రోడ్లు, బి.టి రోడ్లు వేయించిన ప్రభుత్వం బీఆర్ఎస్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, మల్లయ్య యాదవ్, వగ్గుల రవీందర్, శివరాజ్ యాదవ్, చంద్రశేఖర్, హాన్య నాయక్, కృష్ణ, శివకుమార్, పృధ్వి, లింగం, బంధులాల్, ఖలీల్, రాజు నాయక్, గోపాల్ నాయక్, రమేష్ నాయక్, రవి నాయక్, గుండు అశోక్, గుడ్డు యాదవ్, నవీన్, హనుమంతు, శ్రీకాంత్, రాజశేఖర్, సాయి యాదవ్, పవన్, తండా వాసులు పాల్గొన్నారు.

# రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు, నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డు ను , నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను, రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ నర్సంపేట మహబూబాబాద్ నర్సంపేట రోడ్డును, పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
- సేవాలాల్ జయంతి సందర్భంగా కొత్తూరు తండా నుండి కొత్తూరు మున్సిపాలిటీ వరకు భారీ ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్స్



**తొలి అక్షరం/కొత్తూరు, ఫిబ్రవరి15:** గిరిజనుల అభివృద్ధికి, వారి హక్కుల సాధన కోసం,తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు, గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ సోమ్లా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై కొత్తూరు మున్సిపాలిటీలో పలు కాలనీలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కుల,మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనమంతా ఒక్కటే అన్న భావజాలాన్ని ఎలుగెత్తి చెప్పిన గొప్ప మహానుభావులు అని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, అనిత శ్రీనివాస్ గౌడ్, హేమ దేవేందర్ ముదిరాజ్, మాధవి గోపాల్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాజేందర్ గౌడ్, మాదారం అనురాధ కృష్ణ గౌడ్, యువ నాయకుడు శివ చారి, మాజీ వార్డ్ సభ్యుడు గోవింద్ నాయక్, సురేందర్, అంజి నాయక్, వీరమోని శ్రీను ముదిరాజ్, లక్ష్మయ్య, తుప్పర రవి, రాఘవేందర్, సాగర్, అనిల్ తండావాసులు పాల్గొన్నారు.



# రమేష్ - విజయ కుమారి వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పర్శిక, రాజు



**తొలి అక్షరం/బయ్యారం, ఫిబ్రవరి 15:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీ పరిధీలోని ఉన్న గ్రామం మూల పోసారంలో వాసం సర్వయ్య- సుక్కమ్మ దంపతుల కుమారుడు రమేష్- విజయ కుమారి వివాహ రిసెప్షన్ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు పర్శిక రాజు నూతన వధూవరులు నిండు నూరేళ్లు సిరి సంపదలతో నూట ఒక్కటి దేవుళ్ళ కృప వారిపై ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ధారావత్ శీను, వారితో పాటు మాజీ సర్పంచ్ ముడీగా, వజ్జయ్య, ఏలూరి నరసింహరావు,ఏలూరి, రామ్, అల్లెం కృష్ణ , సురబాక కోటయ్య, అల్లెం ప్రభాకర్ ఏప నాగరాజు, పరిషిక రాము, అల్లెం కృష్ణ, అల్లెం రాంబాబు, ఇరప కమలాకర్,అల్లెం మహేష్, కొట్టెం సంతోష్,జబ్బా రాకేష్,ఏప రవిబాబు,బచ్చల పవన్, శివ, బంధుమిత్రులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**తొలిఅక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన సంకినేని రాజు - మౌనిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి, పిసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పోలిశెట్టి భాను ప్రకాష్. మార్కెట్ డైరెక్టర్లు రావుల మైపాల్ రెడ్డి,దూదిమెట్ల కొమరయ్య, నాయకులు ఆవుల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల రాజు, దూదిమెట్ల రాజు,బాలాజీ,వెంకట్రామ్ పాల్గొన్నారు.


# విద్యోదయలో విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులైన వేళ




**తొలి అక్షరం/నెక్కొండ, ఫిబ్రవరి 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ హైస్కూల్లో స్వయంపరి పాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది .విద్యార్థులే ఉపాధ్యాయులై తమ నైపుణ్యాలను ప్రదర్శిస్థ పాఠాలు భోదించడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో డీఈవోగా ఎండి జనైద్. డిప్యూటీ డీఈవోగా ఎం, వాసవి ఎంఈఓ గా ధరణి రెడ్డి, ప్రిన్సిపాల్ గా ఎండి సమ్రీన్ విధులు నిర్వహించటం జరిగింది. వీరితోపాటు ఆక్టింగ్ ఎమ్మెల్యేగా పి, నాగ రాజు , ఎంపీగా వివేక్ పాల్గొన్నారు.ఇందులో డి, అజయ్. యమ్ .సుశాంత్ . కృష్ణప్రసన్న లు ఉత్తమప్రతిభ కనబరిచారు. సాయంత్రం జరిగిన సమావేశంలో విద్యార్థులు తమతమ అనుభవాలను చెప్పడం జరిగింది.పాఠశాల కరస్పాండెంట్ చల్లా, నాగార్జునరెడ్డి. ప్రిన్సిపాల్ చల్లా,పారిజాతం ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎండి. షరీఫ్ ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినీ,విద్యార్థులను అభినందించడం జరిగింది.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజి ఎంపీపీ జక్క అశోక్

**తొలి అక్షరం/చెన్నారావుపేట, ఫిబ్రవరి 15** చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ జక్క అశోక్ సూరిపల్లి మాజీ సర్పంచ్ బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గాదె భద్రయ్య-కోమల కుమారుడు వంశీ-సృజన వివాహ వేడుక కు హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించినారు.ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎంపీపీ,సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి,మాజీ బి.ఆర్.స్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న సూరిపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్టాపన

**- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్,ఫిబ్రవరి15:** వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో శ్రీ కృష్ణ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ,ధ్వజస్తంభం ప్రతిష్టాపన,నంద వాసుదేవ,దేవకి వసుదేవుడు విగ్రహాల ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి,దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు జడ్పి టిసిలు,మున్సిపల్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు,ఎంపిటిసిలు, సర్పంచు లు,మండల పార్టీ అధ్యక్షులు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/మంథని:** దైవ భక్తితో, ధర్మ మార్గంలో బంజారాలను నడిపించిన మహానుభావుడు ధర్మం, నైతికత, సమానత్వాన్ని బోధించిన గొప్ప తత్వవేత్త,బంజారాల హక్కుల కోసం పోరాడిన యోధుడు, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని రాజగృహ లో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమములో మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## వరుస చోరీలకు పాల్పడుతున్న కాపర్ వైర్ దొంగల అరెస్ట్

**తొలి అక్షరం/రామగిరి:** గత కొద్ది రోజులుగా మండలంలోని బేగంపేట్, ఆదివారం పేట,సుందిళ్ల,ముస్త్యాల,మంథని మండలం, అంతర్గాం మండలంలో ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్ ఎత్తుకెళ్లిన దొంగలను అరెస్టు చేయడం జరిగింది.వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మోటం దేవేందర్,మోటం అజయ్,మోటం రాంబాబు,సజ్జ శిరీష్ ఒక ముఠాగా ఏర్పడి ట్రాన్స్ఫార్మర్ల నుంచి కాపర్ వైర్ దొంగలించి అమ్మడం మొదలుపెట్టారు.సుమారు తొమ్మిది ట్రాన్స్ఫార్మర్ నుండి కాపర్ వైర్ చోరీకి గురయింది.దొంగలించిన కాపర్ వైర్ ను అమ్మడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలానికి చెందిన గంగాధర్,రాములు లను,సంప్రదించి కాపర్ వైర్ అమ్ముతుండగా ముందస్తు సమాచారం మేరకు రామగిరి ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బందితో మోటం దేవేందర్ ఇంటి వద్ద పట్టుకొని ఆరుగురు వ్యక్తులను ఆదుపులోకి తీసుకోవడం జరిగింది.వీరి వద్ద నుండి 35 కిలోల కాపర్ వైర్,రెండు బైకులను స్వాధీనం చేసుకుని రిమాండ్ చేయడం జరిగింది.

## పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సీపీ

**తొలి అక్షరం/హనుమకొండ:** నర్సంపేట పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న జనార్దన్ గతేడాది సెప్టెంబర్ 7వ తేదిన అనారోగ్యంతో మరణించాడు. దీంతో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన రూ.7.89 లక్షల చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా జనార్ధన్ సతీమణి లీలకు అందజేశారు.

## బిజెపి ఎంబిడి జిల్లా నూతన అధ్యక్షులను సన్మానించినా నాయకులు

**తొలి అక్షరం/మహబూబాబాద్:** మానుకోట జిల్లా భాజపా పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ వల్లభూ వెంకటేశ్వర్లను బయ్యారం మండల నాయకులు కలిసి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు బయ్యారం మండల మాజీ అధ్యక్షులు వీసం వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి రాథోడ్ భాయ్, మండల మాజీ టౌన్ ప్రెసిడెంట్ వన్నం రామారావు, మాజీ ప్రధాన కార్యదర్శి బిజ్జా కనకయ్య, మాజీ మహిళ మోర్చ నాయకురాలు ఉపేంద్ర, ఇర్పా శీను, మెరుగు ఐలయ్య, రాందాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణలోని పలు జిల్లాల్లో భయపెడుతున్న బర్డ్ ఫ్లూ

- ఈ వ్యాధి దెబ్బకి కోళ్ల ఫారాల్లో లక్షలాది కోళ్లు బలవుతున్నాయి
- బర్డ్ ఫ్లూ భయంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీగా తగ్గిన మాంసం,గుడ్ల వినియోగం
- పౌల్ట్రీ రంగానికి తీవ్ర నష్టం తో పాటు సవాలుగా మారుతున్న బర్డ్ ఫ్లూ వ్యాధి
- మనుషులకు సోకితే కనిపించే లక్షణాలు ఇవే
- తీవ్రమైనజ్వరం, అలసట,కళ్ళు ఎర్రబడటం, గొంతునొప్పి, పొడిదగ్గు.
- హెచ్చరిస్తున్న తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు







**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి15:** ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలను బర్డ్ ఫ్లూ భయపెడుతోంది ఈ వ్యాధి రెండు తెలుగు రాష్ట్రాలను వనికిస్తోంది. మెల్లిగా ఆంధ్ర నుంచి తెలంగాణ వైపు విస్తరించి కోళ్లను బలి తీసుకుంటుంది. ఈ వ్యాధి లక్షణాలతో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. పౌల్ట్రీ రంగానికి ఇప్పుడిదో సవాలుగా మారింది. గతంలో బర్డ్ ఫ్లూ వ్యాధితో లక్షల సంఖ్యలో కోళ్లు పిట్టల్లా నేలరాలిన సంగతి విధితమే. వందలాదిమంది పౌల్ట్రీ యజమానులు ఆర్థికంగా దివాల తీసిన సంగతి తెలిసిందే. కాగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం నివారణ చర్యలపై దృష్టిపెడుతోంది. పౌల్ట్రీ రంగం అప్రమత్తంగా ఉండాలంటూ అలర్ట్ చేస్తుంది. బర్డ్ ఫ్లూ వ్యాధి లక్షణాలతో కోళ్లు మరణిస్తే వెటర్నరీ అధికారులకు సమాచారం ఇవ్వాలంటూ అధికారులను సమాయత్తం చేస్తుంది. ప్రస్తుతం ఈ అంశం పౌల్ట్రీ యజమానులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.బర్డ్ ఫ్లూ వ్యాధిని ఏవిఎన్ ఇన్ ఫ్లు మెంజ్ అని పిలుస్తారు.ఈ వ్యాధి కోళ్లు,బాతులు ఇతర పక్షుల నుండి వ్యాపిస్తుంది హెచ్5 ఎన్1 అనే వైరస్ వల్ల పక్షుల్లో ఈ వ్యాధి సోకుతుంది ప్రధానంగా ఈ వ్యాధి కోళ్లల్లో అధికంగా వెలుగు చూస్తోంది బర్డ్ ఫ్లూ సోకిన కోళ్ల ఈకలు క్రమంగా రాలిపోతుంటాయి. గుడ్ల ఉత్పత్తి క్రమంగా తగ్గుతుంది విపరీతమైన నీరసం కోళ్లల్లో ఆవహిస్తోంది. వ్యాధి ముదిరే కొద్ది శరీరంలోని ఒక్కో అవయవం దెబ్బతింటుంది నోరు,కళ్ళు,ముక్కు,ద్వారా సొంగ కారుతుంది వ్యాధి సోకిన 48 గంటల కాలవ్యవధిలో ఆ కోడి ప్రాణం విడిచే అవకాశం ఉంది. ఈ సొంగ ద్వారానే ఒక కోడి నుండే మరొ కోడికి ఈ వ్యాధి వ్యాపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. **పౌల్ట్రీ పరిశ్రమకు సవాల్గా మారుతున్న బర్డ్ ఫ్లూ వ్యాధి ..** బర్డ్ ఫ్లూ వ్యాధి పౌల్ట్రీ పరిశ్రమకు పెద్ద సవాల్ గా మారుతుంది గతంలో పలుమార్లు ఈ వ్యాధి సోకి లక్షలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి దీంతో పౌల్ట్రీ యజమానులు తీవ్రంగా నష్టపోయారు. మళ్లీ ఇప్పుడు బర్డ్ ఫ్లూ భయం వారిని వెంటాడుతుంది పౌల్ట్రీ రంగాన్ని నమ్ముకున్న వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది.పౌల్ట్రీ ఫారం లోని ఒక్క కోడికి ఈ వ్యాధి వ్యాపించిన మొత్తం పౌల్ట్రీ ఫామ్ లోని కోళ్ళని తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉంది. అందుకే ప్రభుత్వం అప్రమత్తత అవసరమంటుంది. నిన్న మొన్నటివరకు పొరుగు రాష్ట్రాలను మాత్రమే వణికించిన బర్డ్ ఫ్లూ నేడు రాష్ట్రం లో కూడా పంజా విసురుతుంది. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ లక్షణాలతో కోళ్లు మృత్యువాత పడడం చికెన్ ప్రియులను సైతం కలవర పాటుకు గురిచేస్తుంది. ఇటీవలే వెలుగులోకి వచ్చిన ఈ అంశం పౌల్ట్రీ యజమానుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బర్డ్ ఫ్లూ క్రమంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పౌల్ట్రీ యజమానులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు సూచిస్తున్నారు ప్రజావాణి సాక్షిగా ఈ అంశంపై అధికారులు చర్చ లేవనెత్తారు. వెటర్నరీ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ వారి సమన్వయంతో వ్యాధి నివారణకు కృషి చేయాలని సూచిస్తున్నారు ఒకే చోట అధిక మొత్తంలో కోళ్లు మృత్యువాత పడినట్లయితే తక్షణమే వెటర్నరీ అధికారులకు సమాచారం ఇవ్వాలని చెబుతున్నారు బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్లు చనిపోయినట్లయితే వాటిని పాతిపెట్టి బయో కెమికల్ చల్లాలని వారు సూచిస్తున్నారు. బర్డ్ ఫ్లూ అనేది ఒక రకమైన వైరస్. ఇది పక్షుల నుండి మనుషులకు వ్యాపిస్తుంది. మనుషుల్లో బర్డ్ ఫ్లూ లక్షణాలు గుర్తించడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది ప్రాణాంతకమైన వైరస్. ఈ వైరస్ సోకిన వారిలో కనిపించే 10 ముఖ్యమైన లక్షణాలు ఇలా ఉంటాయి. 1.జ్వరం..బర్డ్ ఫ్లూ సోకిన వారికి ఎక్కువ జ్వరం వస్తుంది. ఇది 100 డిగ్రీల ఫారెన్ హీట్ కంటే ఎక్కువ ఉండవచ్చు. 2.పొడి దగ్గు లేదా రక్తంతో కూడిన దగ్గు కూడా బర్డ్ ఫ్లూ సాధారణ లక్షణం అని నిపుణులు చెబుతున్నారు. 3.గొంతు నొప్పి, గొంతులో మంట కూడా బర్డ్ ఫ్లూతో బాధపడుతున్న మనుషుల్లో కనిపిస్తాయి. 4.శరీరంలో కండరాల నొప్పులు కూడా బర్డ్ ఫ్లూ లక్షణాలలో ఒకటి. సాధారణంగా వచ్చే పెయిన్స్ కంటే భిన్నంగా ఉంటుంది. 5.తీవ్రమైన తలనొప్పి కూడా బర్డ్ ఫ్లూతో బాధపడుతున్న వారిలో కనిపిస్తుంది. 6.సోకిన వారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. ఇది చాలా ప్రమాదకరమైనది. వెంటనే అప్రమత్తం అవ్వాలి. 7.బర్డ్ ఫ్లూ సోకిన కొంతమందికి విరేచనాలు, వాంతులు కూడా అవుతాయి. 8.కళ్లు బాగా ఎర్రబడటం, నీరు కారడం కూడా బర్డ్ ఫ్లూ లక్షణాల్లో ఒకటి. 9.తీవ్రమైన అలసట, నీరసం కూడా బర్డ్ ఫ్లూతో బాధపడుతున్న వారిలో కనిపిస్తాయి. 10.కొన్ని సందర్భాలలో బర్డ్ ఫ్లూ న్యుమోనియాకు కూడా దారితీస్తుంది. ఇది ప్రాణాంతకం.ఈ లక్షణాలలో ఏవైనా మీకు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. బర్డ్ ఫ్లూ నిర్ధారణ కోసం వైద్యులు కొన్ని పరీక్షలు చేస్తారు. ఈ వ్యాధికి చికిత్స అందుబాటులో ఉంది. ప్రారంభ దశలో గుర్తిస్తే తొందరగా నయం చేయవచ్చు. చికిత్సలో భాగంగా వైద్యులు యాంటీవైరల్ మందులు సూచిస్తారు. ఈ మందులు వ్యాధి తీవ్రతను తగ్గించడంలో సహాయపడతాయి.

## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి



**తొలి అక్షరం/హనుమకొండ,15:** హన్మకొండ కేంద్రంగా వందలాది మంది దివ్యాన్గులకు ఆశాకిరణంగా నిలుస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రంలో కంప్యూటర్స్ లో డిగ్రీ చేస్తున్న వారి కోసం హన్మకొండ బాల సముద్రంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను చైర్మన్ రామ్ లీలా, సభ్యులు నిఖిల్, కళ్యాణ్ లతో కలిసి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ శారీరక, మానసిక సవాళ్ళను ఎదుర్కుంటున్న అనేక మంది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడనుంది. పేదవారిలో శివుణ్ణి దర్శించుకొమ్మని స్వామి వివేకానంద చెప్పాడు. కానీ, దివ్యాన్గుల్లో దేవుణ్ణి దర్శించుకొమ్మని తమ సేవల ద్వారా సమాజానికి సందేశం అందిస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఇలాంటి ఉన్నతమైన కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములను చేయడం అదృష్టంగా భావిస్తున్నాం. నాతో పాటు గువ్వ రాజేష్, సతీష్ రెడ్డి, రూప్ సింగ్, గణేష్, రేవంత్ లు పాల్గొన్నారు.



## ఎన్ఐటి వరంగల్‌లో 14వ నేషనల్ లెవల్ మేనేజ్‌మెంట్ ఫెస్టివల్ 'క్యూరా 2025' ప్రారంభం



**తొలి అక్షరం/హనుమకొండ,15:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) వరంగల్‌లోని మేనేజ్‌మె ంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో 14వ జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ ఫెస్టివల్ 'క్యూరా 2025' ఫిబ్రవరి 15-16 తేదీల్లో నిర్వహించ బడుతోంది. ఈ వేడుక రామన్ హాల్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి వరుణ్ రెడ్డి కర్నాటి, ఐఏఎస్, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఉత్తర తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ప్రొఫెసర్. ఎ. వేణు వినోద్, డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్),డైరెక్టర్ ఇన్-ఛార్జ్, ప్రొఫెసర్. జి. సునీత, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి, ప్రొఫెసర్. మొహమ్మద్ షఫీ, ఫ్యాకల్టీ అడ్వైజర్, క్యూరా అతిథులుగా పాల్గొన్నారు. దీప ప్రజ్వలన అనంతరం, శ్రీ శర్జిల్, క్యూరా స్టూడెంట్ కోఆర్డినేటర్, ఈ ఫెస్టివల్‌లో రెండు రోజుల పాటు ఏడు పోటీ కార్యక్రమాలు జరుగుతాయని, దేశవ్యాప్తంగా 120 మంది బిజినెస్ స్కూల్ విద్యార్థులు పాల్గొంటున్నారని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్. మొహమ్మద్ షఫీ, గత 13 ఏళ్లుగా క్యూరా విద్యార్థులకు పరస్పర అభిప్రాయాలను పంచుకునే వేదికగా నిలుస్తోందని తెలిపారు. ప్రొఫెసర్. జి. సునీత, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగ పరిచయం ఇస్తూ, విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలతో పాటు పారిశ్రామిక అవసరాలను తీర్చే విధంగా విభాగం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ప్రొఫెసర్. ఎ. వేణు వినోద్, మేనేజ్‌మెంట్ ఫెస్టివల్స్ విద్యార్థుల సామగ్ర వికాసానికి ఎంతగానో దోహదపడతాయని, నేతృత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపకరిస్తాయని అన్నారు. ముఖ్య అతిథిగా వరుణ్ రెడ్డి కర్నాటి, ఐఏఎస్, తాజా సమస్యలను పరిష్కరించగల సామర్థ్యం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు అత్యంత అవసర మని పేర్కొన్నారు. ఉద్యోగుల మనోభావాలను అర్థం చేసు కుని, వారితో కలిసి పనిచేసేలా ఒక నాయకుడు ఉండాలి అని చెప్పారు. టీజీఎన్పీడీసీఎల్ లో తీసు కుంటున్న ముం దడుగులను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఉద్యోగి కేంద్రిత నాయకత్వం ద్వారా సంస్థ ను విజయ వంతంగా నడిపించవచ్చని వివరించారు. ప్రపంచం భారతదేశాన్ని వ్యాపార కేంద్రంగా చూస్తోందని, సంస్థలు పోటీని ఎదుర్కోవాలంటే ఆవిష్కరణలు, కొత్త ఆలోచనలు, అప్డేట్ అవ్వడం ఎంతో అవసర మని పేర్కొన్నారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం విభిన్న పోటీలు ప్రారంభ మయ్యాయి, వీటిలో మార్కెటింగ్, ఫైనాన్స్, స్ట్రాటెజీ, బిజినెస్ క్విజ్, ప్రెజెంటేషన్, కేస్ స్టడీ తదితర విభాగాలు ఉన్నాయి. ఈ పోటీల్లో పలుచోట్ల నుంచి వచ్చిన బిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ నైపుణ్యాలను పరీక్షించుకుంటున్నారు.



# ఓటీటీలో అకట్టుకున్న అమలాపాల్

**• టీచర్ పాత్రపై పలువురి ప్రశంసలు**

అమలాపాల్ కీలక పాత్రలో వివేక్ దర్శకత్వం వహించిన మలయాళ చిత్రం 'ది టీచర్'. రెండేళ్ల కిందట థియేటర్లలో విడుదలై మిశ్రమ స్పందనకు పరిమితమైంది. ఇందులో అమలాపాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా కనిపించింది. 2022 డిసెంబర్‌లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు మొదట మిశ్రమ స్పందన వచ్చినా తర్వాత పుంజుకుని హిట్ కేటగిరీలో చేరింది. ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతుంది. ఓటీటీ ప్రేక్షకులు ఈ సినిమా విపరీతంగా ఆదరిస్తున్నారు. ఓ టీచర్ తనకు అన్యాయం చేసిన నలుగురు స్టూడెంట్స్ పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుందన్న కథా ఆచఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు వివేక్. పక్కా మలయాళం మార్క్ రివేంజ్ థ్రిల్లర్ మూవీ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. రెగ్యులర్ రివేంజ్ థ్రిల్లర్ సినిమాలకు భిన్నంగా ఈ చిత్రం ఉంటుంది. ఇందులో దేవిక అనే టీచర్ పాత్ర అమలాపాల్‌కు చక్కని ప్రశంసలు తీసుకొచ్చింది. ఊహకందని క్లైమాక్స్ సినిమాకే హైలెట్ అయ్యింది. థ్రిల్లర్, రివేంజ్ థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇష్టపడే వారికి ఈ సినిమా ఎక్కువ నచ్చుతుంది. ఇందులో హకీమ్ షా, చెంబన్ వినోద్ జోష్, మంజు పిళ్లై కీలక పాత్రలు పోషించారు. దేవిక (అమలా పాల్) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్. ఓ రోజు స్కూల్లో ఈవెంట్ తర్వాత ఆమె తిరిగి ఇంటికి వెళ్తుండగా మరుసటి రోజు తన శరీరంపై ఉన్న గాయాలు చూసి షాకవుతుంది. అసలు ఆరోజు తనకు ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఓ స్టూడెంట్ ఇంటికి వెళ్లగా.. అక్కడ భయంకరమైన నిజం తెలుస్తుంది. తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఎలా పోరాడింది? కట్టుకున్న భర్త వదిలేసినా అత్త ఇచ్చిన ధైర్యంతో జరిగిన అన్యాయంపై ఎలా ఫైట్ చేసింది. ఆ అన్యాయానికి పాల్పడిన నలుగురు స్టూడెంట్స్‌పై ఎలా ప్రతీకారం తీర్చుకుంటుంది అన్నది కథ.



# పెద్దలమాట చద్దిమూట అంటున్న కంగనా రనౌత్

'పెద్దల మాట చద్ది మూట' అనే విషయం ఇప్పుడు తనకు అర్థం అయిందని బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా రనౌత్ అన్నారు. సినీ, రాజకీయ రంగాల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. అంతే కాదు తాజాగా వ్యాపార రంగంలోకి అడుగు పెట్టారు. హిమాచల్‌లోని మనాలిలో కేఫ్‌ను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా చిన్ననాటి కల 'ది మౌంటెన్ స్టోరీ' హిమాలయాల నడిబొడ్డున వికసించింది. ఈ కేఫ్ కేవలం భోజనం చేసే ఒక ప్రదేశం కాదు.. నా తల్లి వంట గది సువాసనలకు నిలయం" అని రాశారు. ఈ సందర్భంగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చిన్నతనాన్ని, తన మాతృమూర్తి చెప్పిన మాటల్ని గుర్తు చేసుకున్నారు. 'ఒక మహిళగా ఇంటి పనులకు ఎక్కువ సమయం కేటాయించాలని అమ్మ ఎప్పుడూ చెబుతుండేది. ఊరగాయ, నెయ్యి తయారు చేయడం, కూరగాయలు ఎలా పండించాలో నేర్చుకోమని చెప్పేది. ఆ మాటల్ని పట్టించుకునే దాన్ని కాదు. అమ్మ తెలివితక్కువతనం తో చెబుతుంది అనుకునేదాన్ని. అవి నేర్చుకోవడం వల్ల ఏమీ ఉపయోగం ఉండదనుకున్నాను. దేశంలోనే చిన్న వయసులో ధనవంతురాలైన మహిళల్లో నేను ఒకదాన్ని అని అనుకునేదాన్ని. కానీ, ఆమె మాటలకు అర్థం ఏంటో ఇప్పుడు అర్థమైంది. నేను కేఫ్ ప్రారంభించాను. మా అమ్మ ఈరోజు ఎంతో సంతోషంగా ఉంది. నేను పరిణతి చెందానని, తెలివైనదాన్ని అయ్యానని అమ్మ భావిస్తోంది. పెద్దల మాట చద్ది మూట.. వారు చెప్పింది వినాలి, పాటించాలి అని ఇప్పుడు అర్థమైంది" అని కంగనా అన్నారు. వాలంటైన్స్ డే సందర్భంగా కంగనా ఈ బిజినెస్‌కు శ్రీకారం చుట్టారు.

# రష్మికపై కన్నడిల మండిపాటు

**- సొంత ఊరు చెప్పుకోవటానికి ఏంటీ సమస్య?**

పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప-2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు. "నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక. 'ఛలో'తో టాలీవుడ్‌కి పరిచయమైయ్యారు. ఇక్కడ వరుస విజయాలు అందుకున్న ఆమె స్టార్ హీరోయిన్‌గా జాబితాలో చేరిపోయింది. ఇప్పుడు అగ్ర హీరోల సరసన నటిస్తోంది. అంతే కాదు హిందీ పరిశ్రమలోనూ అవకాశాలు అందుకుంటోంది.





# రూ.100 కోట్ల బడ్జెట్‌లోకి వెళ్లిన తండేల్

యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, సాయి పల్లవి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం తండేల్. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 07 ఈ మూవీ భారీ అంచనాల మధ్య రిలీజ్ అయింది. ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తోంది. విడుదలైన రెండు రోజుల్లోనే దాదాపు రూ.41కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు నమోదు చేసిందీ మూవీ. అయితే తాజాగా 8 రోజుల్లోనే ఈ మూవీ రూ. 95.20 కోట్ల వసూళు రాబట్టి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ వీకెండ్ లోనే రూ. 100 కోట్లు కొల్లగొడుతుందని చిత్ర యూనిట్ అంచనా వేస్తోంది. దీంతో చైతూ రూ. 100కోట్ల క్లబ్ లోకి చేరనున్నట్లు సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమాను గీత ఆర్ట్స్ బ్యానర్ పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. ఇక ఈ మూవీలో డీ గ్లామర్ లుక్ లో చైతూ, సాయి పల్లవి కనిపించారు. చాలా సన్నివేశాల్ని ఎండలో, వానలో, సముద్రంలో 30 రోజులపాటు రాత్రింబవళ్లు కష్టపడి ఈ చిత్రం షూటింగ్ చేశారట. అందుకే సినిమాలో సముద్రం సన్నివేశాలు చాలా అద్భుతంగా వచ్చాయని ఇండస్ట్రీ వర్గాలతోపాటు సినిమా చూసిన ప్రేక్షకులు చెప్తున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు సమాచారం. దాదాపు రూ.90 కోట్లతో ఈ సినిమా రూపొందించినట్లు టాక్. అయితే ప్రస్తుతం పాజిటివ్ టాక్ తో సినిమా దూసుకెళ్తోంది. ఈ వారం వీకెంట్ పూర్తయ్యేనాటికి తండేల్ మూవీ రూ.100 కోట్ల క్లబ్ లోకి చేరుకుంటుందని సమాచారం.

# వరుస హిట్స్ దూసుకుపోతున్న సాయిపల్లవి

సెన్సేషనల్ బ్యూటీగా పేరు తెచ్చుకున్న బ్యూటీ సాయి పల్లవి. మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణిస్తుంది. వరుసగా హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ వరుసగాహిట్స్ అందుకుంటుంది. రీసెంట్ గా అమరన్, తండేల్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శివకార్తికేయన్, సాయి పల్లవిగా జంటగా నటించిన అమరన్ సినిమా తమిళ్ లో తెరకెక్కినా కూడా తెలుగులోనూ సూపర్ హిట్ గా నిలిచింది. ఇక నాగ చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా సంచలన విజయం సాధించింది. ఈ సినిమా ఏకంగా 100కోట్లకు పైగా వసూల్ చేసి ఇప్పటికీ హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకుపోతుంది. సాయి పల్లవికి ఇండస్ట్రీలో ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఎక్కడా స్కిన్ షో చేయకుండా అద్భుతంగా నటించి మెప్పిస్తుంది. సాయి పల్లవి నటి మాత్రమే కాదు అద్భుతమైన డాన్సర్ కూడా.. సినిమాల్లోకి రాక ముందు సాయి పల్లవి పలు టీవీ షోల్లో డాన్స్ చేసింది. తెలుగులో డాన్స్ షో ఢీలోనూ పాల్గొంది సాయి పల్లవి. ఇక సినిమాల్లో సాయి పల్లవి తన డాన్స్ తో ఆకట్టుకుంటుంది. అయితే సాయి పల్లవి ఓ సాంగ్స్ కు స్వయంగా కొరియోగ్రాఫ్ చేసుకున్న విషయం తెలుసా.? సాయి పల్లవి కొరియోగ్రఫీ చేసుకున్న సాంగ్స్ ఏవో తెలుసా.? సాయి పల్లవి ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఓ సీన్ లో హీరోకు అతని ఫ్రెండ్స్ కు సాయి పల్లవి డాన్స్ నేర్పించే సన్నివేశం ఉంటుంది. ఆ సాంగ్ కు సాయి పల్లవి స్వయంగా కొరియోగ్రాఫ్ చేసిందట. అంతే కాదు తెలుగులోనూ సాయి పల్లవి కొన్ని సాంగ్స్ లో స్టెప్స్ ను కొరియోగ్రాఫ్ చేసుకుందట. %-%లవ్ స్టోరీ%-% మూవీలో %-%సారంగ దరియా%-% పాటలో సాయి పల్లవి కొన్ని స్టెప్స్ కంపోజ్ చేసుకుందట. అలాగే నానితో నటించిన శ్యామ్ సింగరాయ్ సినిమాలో ప్రణవాలయ%-% పాటకి కూడా సాయిపల్లవినే కంపోజ్ చేసిందని టాక్. ప్రస్తుతం సాయి పల్లవి హిందీలో రామాయణం సినిమాలో నటిస్తుంది. అలాగే శింబు సినిమాలోనూ సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందట.